నేడు వాకర్స్‌తో 'రాగిడి' మార్నింగ్‌వాక్

బోడుప్పల్: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని లక్ష్మీనగర్ ఆక్సిజన్ పార్కులో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌ను శుక్రవారం ఉదయం 6గంటలకు కలువనున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డివిజన్ ఇంచార్జ్‌లు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

30లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే.. 5శాతం తగ్గింపు

ఆస్తి పను చెల్లిస్తున్న జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ

శామీర్‌పేట, ఏప్రిల్ 25: ఏప్రిల్ 30లోగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం తగ్గింపు స్కీంను సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలో 5 శాతం తగ్గింపు స్కీమ్‌ను సద్వినియోగం చేసుకుని జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ రూ.13 లక్షలు, ఇతరులు రూ.6 లక్షల 81 వేలు గురువారం ఒక్కరోజులోనే చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీకే ఈఎంఆర్ఐ ప్రతినిధులు, మున్సిపల్ డిప్యూటీ డీఈ జీ.సునీత, బిల్ కలెక్టర్ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల పెండ్లిళ్లకు పుస్తె మట్టెలు అందజేత

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో ఆడబిడ్డల పెండ్లికి పుస్తె మట్టెలు అందజేస్తున్న మాజీ ఎంపీపీ పద్మా జగన్‌రెడ్డి

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 25: పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు గురువారం మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి పుస్తె మట్టెలను అందజేశారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన శ్రీలత, మల్లిక, ఆర్తీసింగ్‌ల పెండ్లిళ్లు నిశ్చయం కాగా వారికి తమ వంతు సహాయంగా అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దంపతులు ఇంటి పెద్దలకు గురువారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 25 : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. శామీర్‌పేటకు చెందిన మోహిన్(26) బుధవారం రాత్రి బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. మార్గమధ్యలో ఓఆర్ఆర్ రోటరీ దగ్గర అతన్ని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నగరానికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం

కీసర, ఏప్రిల్ 25: ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కీసరలో గురువారం బీజేపీ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు.

గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా ఉంటా..

- రామంతాపూర్ డివిజన్‌లో లక్ష్మారెడ్డి ప్రచారం
- ప్రజల నుంచి అపూర్వ స్పందన
- మద్దతుగా పలు ప్రాంతాల్లో శ్రేణుల ప్రచారం
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

జవహర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్ లలితాయాదవ్



రామంతాపూర్ నెహ్రూనగర్‌లో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ శ్రేణులు

మేడ్చల్‌లో ఓ హోటల్ వద్ద బోండాలు వేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీ, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసురాగడిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

రామంతాపూర్,ఏప్రిల్ 25: కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా ఉంటానని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రామంతాపూర్ డివిజన్‌లోని నెహ్రూనగర్, ఇందిరానగర్‌లో కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.అంతకు ముందు బద్దిపోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. నెహ్రూనగర్ కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ వల్లే అభివృద్ధి జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపించాలన్నారు. ఉప్పల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, సర్వబాబు యాదవ్,శ్రీకాంత్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,నర్సింగ్‌రావు, సూరం శంకర్, చాంద్‌పాష,బోసాని పవన్‌కుమార్,నర్సింహ, శీను,శంకర్,ఫయాజ్,సాలార్,సంధ్యారాణి,జానకి,స్వప్న, రాధమ్మ, లక్ష్మి, మంజుల,భాగ్య,సబిత,తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

మల్లాపూర్: బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీర్వాదంతో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్, చాణక్యపురి కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లతో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎఉస్ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

మల్కాజిగిరి: పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. గురువారం వారు ఇందిరానగర్ బస్తీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తు కారుగుర్తుకు ఓటువేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబితాకిశోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓటర్లను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తుందని, కానీ ప్రజలు నమ్మి ఓటు వేసే పరిస్థితిలో లేరన్నారు. ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కిశోర్, మహ్మద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే..జవహర్‌నగర్ అభివృద్ధి

జవహర్‌నగర్: బీఆర్ఎస్ పాలనలోనే జవహర్‌నగర్ అభివృద్ధి చెందిందని, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిస్తేనే జవహర్‌నగర్ మరింత ప్రగతి చెందుతుందని కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ అన్నారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, రాంచందర్, సిద్ధులుయాదవ్, ప్రకాశ్, వెంకటేశ్, మహేందర్‌యాదవ్, శేఖర్‌బాబు, సతీష్‌యాదవ్, భాస్కర్, అహ్మద్‌పాషా, గున్న సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ..

మేడ్చల్ రూరల్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని బాసుగాగడి గ్రామంలో పార్టీ నేతలు గురువారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తులు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సంజీవగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ హేమంత్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, సత్తిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఆరోగ్యం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్ : మేడ్చల్ పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీ, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు మహేశ్, అత్వెల్లి అర్చనసందీప్ గౌడ్, గణేశ్, శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి, కారుకు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణు చారి, నాయకులు నర్సింహ రెడ్డి, సందీప్ గౌడ్, రవికుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో ..

కాప్రా: కాప్రాడివిజన్ ఇందిరానగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కొండల్‌గౌడ్, భిక్షపతి, చందు, గిల్బర్ట్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ బస్తీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

నాచారం, చిలుకానగర్‌లో కార్పొరేటర్ల పాదయాత్ర

ఉప్పల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్‌పార్టీ నేతలు ఇంటింటి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. నాచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో రవీంద్రనగర్, రాఘవేంద్రనగర్‌లో గడప గడపకు ప్రచారం చేపట్టారు. అదేవిధంగా చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తా ప్రాంతంలో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి జగన్, నేతలు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో...

చర్లపల్లి: చర్లపల్లి డివిజన్‌లో చేపడుతున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని బీఆర్ఎస్ సినీయర్ నాయకులు మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చక్రీపురం, టీచర్స్ కాలనీ, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సారా అనిల్, మహిపాల్‌రెడ్డి, రెడ్డినాయక్, బాల్‌నర్సింహగౌడ్, లక్ష్మీనర్సింహ, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: ఇందిరానగర్‌లో రాగిడికి మద్దతుగా ప్రచారం చేస్తున్న శ్రేణులు



చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

నాచారంలోని కాలనీల ప్రచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

జవహర్‌నగర్‌లో బీఎల్‌వోలకు అవగాహన కల్పిస్తున్న కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి

తూకుంటలో బీఎల్‌వోలతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సహాయ అధికారి ఆర్.వెంకటగోపాల్.

జవహర్‌నగర్, ఏప్రిల్ 25: సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ తహసీల్దార్ మీటింగ్ హాల్‌లో కీసర ఆర్డీవో వెంకటఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఎల్ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో పారపాట్లకు తావివ్వొద్దు

శామీర్‌పేట, ఏప్రిల్ 25: ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వరాదని బీఎల్‌వోలకు సూచించారు. తూంకుంట మున్సిపాలిటీలో గురువారం బీఎల్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలో 24 బీఎల్‌వోలు ఉన్నారని వారి పరిధిలో ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ స్లిప్పులు రాని వారు సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోల సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నాగారంలో బీఎల్‌వోలతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రాజేందర్

ఓటరు స్లిప్పుల పంపిణీలో అలసత్వం వద్దు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 25: ఓటరు స్లిప్పులను సకాలంలో ఓటర్లకు అందజేయాలని కమిషనర్ రాజేందర్ కుమార్ బీఎల్‌వోలను ఆదేశించారు. గురువారం పురపాలక సంఘం నాగారం కార్యాలయంలో బీఎల్‌వోల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో ఓటర్లందరికీ స్లిప్పులు అందేలా చూడాలన్నారు. పంపిణీలో అలసత్వం ప్రదర్శించవద్దని ఆయన సూచించారు.

మలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం..

అల్వాల్ సర్కిల్‌లో అంతర్జాతీయ మలేరియా వ్యాధి నిర్మూలన దినం సందర్భంగా ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 25: మలేరియా వ్యాధి నిర్మూలనలో అందురు భాగస్వాములు కావాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం అంతర్జాతీయ మలేరియా వ్యాధి నిర్మూలన దినం సందర్భంగా డీసీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెరువుల్లో దోమల నిర్మూలను రసాయనాలను డ్రోన్‌తో పిచికారీ చేయిస్తున్నామని, కాలనీల్లో ప్రతి రోజు ఫాగింగ్ చేస్తున్నామన్నారు.

కాప్రాలో..

కాప్రా: ప్రపంచ మలేరియా దినం సందర్భంగా కాప్రాసర్కిల్ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ప్రభుత్వ రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అనురాధ హాజరై మాట్లాడుతూ దోమల నియంత్రణకు ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేసి ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించుకుందామని రీజియన్ డైరెక్టర్ పిలుపు ఇచ్చారు. మలేరియా నివారణలో జీహెచ్ఎంసీ విస్తృత సేవలు అందిస్తుండటం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాప్రాసర్కిల్ ఎంటమాలజీ విభాగంలో దోమలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సర్కిల్ డీసీ ముకుందరెడ్డి, ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ, ఏఎంసీ షానవాజ్, ఇతర అధికారులతో కలిసి ఆర్‌డీ అనురాధ తిలకించారు. అంతకు ముందు సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మలేరియా నివారణపై ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులు ఆంత్రప్రెన్యూర్లుగా ఎదగాలి

మేడ్చల్, ఏప్రిల్ 25: విద్యార్థులు పట్టభద్రులు కాగానే ఉద్యోగం కోసం చూడకుండా ఆంత్రప్రెన్యూర్లుగా మారే దిశగా అడుగులు వేయాలని ఐడీఏస్ అదనపు కార్యదర్శి ఏవీ రావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో గురువారం 'ఎకానమిక్ ఇంపాక్ట్ ఆఫ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ హై పోటెన్షియల్ డెవలప్‌మెంట్ ఎకానమిక్స్' అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆలోచన ఉంటే కార్యరూపంలోకి తీసుకువచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ వీఎస్‌కే రెడ్డి మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థులు ఆంత్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ సదస్సులను ద్వారా అవసరమైన పరిజ్ఞానాన్ని సముపార్జించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆంజనేయులు, బీబీఏ హెచ్‌వోడీ విద్యాసాగర్, ఎంబీఏ హెచ్‌వోడీ నిర్మల్‌దయానందరాజు, డీన్, హెచ్‌వోడీలు, పీజీ, పీహెచ్‌డీ స్కాలర్లు, అధ్యాపకులు, పరిశ్రమలు, విద్యారంగ నిపునులు, వివిధ రాష్ట్రాల్లోని యూనివర్సిటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సు కరపత్రాన్ని విడుదల చేస్తున్న యూనివర్సిటీ వీసీ వీఎస్‌కే రెడ్డి, ఐడీఏస్ అదనపు కార్యదర్శి ఏవీ రావు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కీసర,ఏప్రిల్25: భారత రాజ్యాంగాన్నే మార్చేస్తామంటున్న బీజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కీసరలోని ప్రధాన చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త, మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ రమేశ్‌శర్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రావన్‌కుమమార్‌గుప్త, మాజీ వార్డు సభ్యులు శంకర్‌గౌడ్, నాయకులు దశరథ్, శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్, సాయినాథ్‌గుప్త, సురేందర్, అశోక్, నర్సింగ్‌రావు, వెంకటేశ్, జగన్‌చారీలతో పాటు 150 మంది వారి అనుచరులు వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, హరివర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, బీబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత

మియాపూర్, ఏప్రిల్ 25 : ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన రమేశ్, కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం తన నివాసంలో రమేశ్‌కు గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇతర పార్టీల వారిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ ఆ పార్టీ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. కాసాని గెలుపునకు శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కాలనీ సమస్యలకు పరిష్కారం

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ బస్తీవాసులతో కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని మ్యాన్‌హోళ్లను సరిగా నిర్మించకుండా, ప్లాస్టరింగ్ చేయకుండా వదిలేశారని.. ఫలితంగా ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు చిక్కుకుపోయి ప్రవాహానికి ఆటంకంగా ఉందని కాలనీవాసులు వివరించారు. మ్యాన్‌హోళ్లకు ప్లాస్టరింగ్ పూర్తి చేయిస్తామని, పారిశుధ్య సిబ్బందితో వ్యర్థాలను తొలగించే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, కాలనీ ప్రతినిధులు నర్సింహులు, సిద్ధయ్య, నర్సింహ, రాంచందర్, గిరి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

మల్కాజిగిరి, ఏప్రిల్ 25: గుర్తు తెలియని వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అంబిక కథనం ప్రకారం.. అల్వాల్‌కు చెందిన వ్యక్తిగా భావిస్తున్న వ్యక్తి రెండు రోజుల క్రితం తీవ్రగాయాలతో గుర్తుతెలియని వ్యక్తి సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానలో చేర్పించి వెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు అక్కడి అధికారులు అల్వాల్ పోలీసులకు సమాచారం అందచేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇతనికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

నిబంధనలకు లోబడే ఎన్నికల ప్రచారం చేయాలి

ఏఆర్‌వో స్నేహ శబరీష్



రాజకీయ పక్షాలతో సమావేశంలో ఏఆర్‌వో, జడ్పీ